నవతెలంగాణ
నల్లగొండ
1
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ- చండూరు

మున్సిపాలిటీ డబుల్ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని గాంధీజీ సేవాసమితి అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా ఆయన మహాత్మాగాంధీ విగ్రహం వద్ద బహిరంగ లేఖ విడుదల చేసి మాట్లాడారు. గత నవంబర్ ఎన్నికల నాటి నుండి ఆగిపోయిన రోడ్డు పనులు పూర్తి కాకపోవడంవల్ల రోడ్డు ఇరువైపులా దుకాణదారులు, పాదాచార్యులు, దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంతకాల సేకరణ చేసి,ఇబ్బందుల గురించి కమిషనర్ మనికరన్ వినతి పత్రం అందజేశామన్నారు. వారం రోజుల్లో పనులు మొదలవుతాయని అధికారులు చెప్పి నెల కావస్తున్న ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రోడ్డు పనులు మొదలు పెట్టకపోతే ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జీఎస్ఎస్ ఉపాధ్యక్షులు ఎండి.రఫీ ,వడ్డే పల్లి భాస్కర్ సాగర్,కర్నాటి శ్రీనివాసులు నేత, తమ్మడబోయిన సైదులు ముదిరాజ్,కట్ట వెంకటేశం , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫేర్వెల్ డే

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొన్నది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి టికెట్‌పై... అంతర్మధనం..!





- అభ్యర్థి ఎంపిక పట్ల పార్టీల కసరత్తు
- కాంగ్రెస్ నుండి తీవ్ర పోటీ
- అభిప్రాయలు సేకరిస్తున్న బీఆర్ఎస్
- బీజేపీని వెంటాడుతున్న అసంతృప్తి

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థుల విషయంలో పార్టీలు అంతర్మధనం పడుతున్నాయి. అభ్యర్థి ఎంపిక పట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ కసరత్తు చేస్తున్నాయి. కాంగ్రెస్ నుండి తీవ్ర పోటీ నెలకొంది, కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అభిప్రాయాలను సేకరిస్తున్నాయి. ఇప్పటికే బీజేపీ అభ్యర్థిని ప్రకటించినప్పటికీ అసంతృప్తి నెలకొంది.



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని భువనగిరి పార్లమెంటు ఎంపీ అభ్యర్థుల విషయంలో పార్టీలు అంతర్మధనం పడుతున్నాయి. పార్లమెంట్ నియోజకవర్గంలో భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, జనగామ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలు ఉన్నాయి. పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధికంగా బీసీ సామాజిక ఓట్లు ఉన్నాయి. అందులో ప్రధానంగా గౌడ్స్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ఆ తర్వాత రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓట్లు ఉన్నాయి. ఈ రెండు సామాజిక వర్గాల నుండి అభ్యర్థులను ఎంపిక చేసేందుకు పార్టీలు తనమునకలై తీవ్ర కసరత్తు చేస్తున్నాయి. ప్రధానమైన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థి ఎంపిక చేయడంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. నియోజవర్గంలోని సామాజిక వర్గాల వారిగా ఓట్లను విభజించి దానికనుగుణంగా అభ్యర్థిని ప్రకటించాలని చూస్తున్నారు. అంతేకాకుండా ప్రజాధరణ ఉన్న అభ్యర్థిని ఎంపిక చేస్తే గెలుపు సునాయసనంగా ఉంటుందని భావించి ఆ అభ్యర్థి కోసం నియోజకవర్గంలో సర్వేలు చేయిస్తున్నారు. ఆశావాహుల పేర్లతో సర్వే చేయించి అభ్యర్థి ఎవరు ఉంటే బాగుంటుందని ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ఈ రెండు పార్టీలు ఇతర పార్టీల నాయకుల వలసలపై కొంతమేరకు ఆశలు పెట్టుకుని కాలాన్ని వెళ్లదీస్తున్నాయి. ఇప్పటికే బీజేపీ అభ్యర్థిని ప్రకటించినప్పటికీ ఆ పార్టీలో అసంతృప్తి కొనసాగుతుంది. బీజేపీ తరఫున ఇప్పటికే బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌కు టికెట్ కేటాయించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా ఆ సామాజిక వర్గానికి కేటాయించాలా, లేదా రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వాలా అనే అంశంపై అంతర్మధనంలో పడిపోయాయి. బీఆర్ఎస్ నుండి గుత్తా సుఖేందర్‌రెడ్డి కుమారుడు అమిత్‌రెడ్డి తొలుత ఉమ్మడి జిల్లాలో ఏదో ఒక స్థానం నుండి ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధపడ్డప్పటికీ అనంతర పరిణామాల్లో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మంతనాలు జరుపుతున్నట్టు సమాచారం. అతనికి ప్రజల్లో ఆదరణ లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ కూడా ఆచీతూచి అడుగులు వేస్తోంది. సామాజిక సమీకరణల్లో భాగంగా బూర నర్సయ్యగౌడ్‌కు పోటీగా బూడిద బిక్షమయ్యగౌడ్‌ను బీఆర్ఎస్ నుంచి పోటీలోకి దించాలనే అలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ పార్టీల పరిస్థితి ఇలాగ ఉంటే వామపక్షాలు మాత్రం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నారు.

కాంగ్రెస్ నుండి తీవ్ర పోటీ

భువనగిరి పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరఫున టికెట్ కోసం చాలామంది ఆశావాహులు పోటీపడుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉండడం, ఈ పార్లమెంటు పరిధిలోని ఆరు నియోజకవర్గాలు హస్తం పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ఉండడం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రజల నుండి మంచి ఆదరణ ఉండడంతో టికెట్ ఇస్తే గెలుస్తామనే ధీమాతో టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎక్కువ మంది గెలిచిన దాఖలాలు ఉండటంతో ఎలాగైనా ఈసారి టికెట్ దక్కించుకొని పార్లమెంట్లో అడుగు పెట్టాలని ఆశావహులు చూస్తున్నారు ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరఫున కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీగా ఇప్పటికే ప్రాతినిధ్యం వహించారు. తాజా మాజీ ఎంపీ అయిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రస్తుతం మంత్రిగా ఉండడంతో పార్లమెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ కేడర్ బలంగా ఉందని అధిష్టానం భావిస్తుంది. కోమటిరెడ్డి కుటుంబానికి ఈ నియోజకవర్గంలో మంచి పట్టు ఉండడంతో ఆ కుటుంబంలో ఒకరికి టికెట్ ఇస్తే బాగుంటుందని అధిష్టానం ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. అందులో భాగంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భార్య కోమటిరెడ్డి లక్ష్మి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సోదరుడికి టికెట్ కేటాయించాలా అనే కోణంలో కూడా అధిష్టానం ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు చాడా కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కుంభం కీర్తి కూడా టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వీరిలో ఒకరికి టికెట్ ఇవ్వల్లా లేకపోతే బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పార్టీలో చేరితే అతని టికెట్ కేటాయించాలా అనే విషయంపై కాంగ్రెస్ పార్టీ చర్చలు చేస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతి విద్యాసాగర్ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నకిరేకల్, భువనగిరి, తుంగతుర్తి, మునుగోడు నియోజకవర్గలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ఆయన కృషి చేశారు. బీసీ సామాజిక కోటలో అతని టికెట్ ఇస్తే ఎలా ఉంటుందని కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. ఏదేమైనా సామాజిక సమీకరణలు, అభ్యర్థుల బలాబలాలను బేరీజు వేసుకునే పనిలో పార్టీలు తలమునకలవుతున్నాయి.

కేంద్రంలో సంకీర్ణ కూటమి

- త్వరలో బీఆర్ఎస్ ఖాళీ
- చివరికి మిగిలేది ఆ నలుగురే
- ఏకైక సెక్యులర్ పార్టీ కాంగ్రెస్సే
- విలేకరుల సమావేశంలో

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ -నల్గొండ టౌన్



జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో సంకీర్ణ కూటమి అధికారంలోకి వస్తుందని, ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని రాష్ట్ర రోడ్డు భవనంలు, సినిమా టో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జోస్యం చెప్పారు.బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందని, ఆ పార్టీలో చివరికి నలుగురు ఆ నలుగురు వ్యక్తులే మిలుగుతారని తెలిపారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నా ఊళ్లల్లో నీళ్ల సమస్యలతో కండ్లలో నీళ్లు వస్తున్నాయని పేర్కొన్నారు.డబ్బుల ఆశతో కేసీఆర్ కుటుంబం తెలంగాణను నాశనం చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పాము లాంటిది,వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క ఎంపి సీటు కూడా రాదని తెలిపారు.కామన్ సివిల్ కోడ్ ఎన్నికలకు ముందు మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే తెచ్చారని పేర్కొన్నారు. ఏకైక సెక్యులర్ పార్టీ కాంగ్రెస్సే అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ బీజేపీ అభ్యర్థిగా సైదిరెడ్డి..!

- రెండో జాబితాలో ప్రకటన
- అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న జిల్లా నేతలు

నవతెలంగాణ- మిర్యాలగూడ



నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని ఖరారు చేస్తూ ఆ పార్టీ అధిష్టానం ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా రెండో జాబితా 72 మందితో ప్రకటించగా తెలంగాణ నుండి ఆరుగురు అభ్యర్థులను ఖరారు చేశారు. అందులో నల్గొండ పార్లమెంటు బీజేపీ టికెట్‌ను సైదిరెడ్డికి కేటాయిస్తూ ప్రకటన చేశారు. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్టీని అంటిపెట్టుకొని ఉంటున్న నాయకులకు నిరాశ ఎదురైంది. పార్టీ కోసం పనిచేసే తమను కాదని తమపై అక్రమ కేసులు బనాయించిన వలసవాదికి టికెట్ ఎలా ఇస్తారని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. సైదిరెడ్డి అభ్యర్థిని నల్గొండ, సూర్యాపేట జిల్లాల బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి చెప్పకుండా బీజేపీలో చేరిన సైదిరెడ్డి తీరుపై గులాబీ క్యాడర్ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఢిల్లీ నుంచి పిలుపు వచ్చిందని, అనుకోని పరిస్థితిలో వెళ్లాల్సి వచ్చిందని, వారి సూచన మేరకు పార్టీలో చేరాల్సి వచ్చిందని, రాష్ట్రంలో బీజేపీ పుంజుకుంటుందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ పరిస్థితి ఏందో అర్థం కావడం లేదని ఆలోచించి బీజేపీలో చేరానని సైదిరెడ్డి ఆడియో రిలీజ్ చేశారు. మీకు చెప్పకుండా వెళ్లినందుకు క్షమించాలి అంటూ తన వెంట ఉండాలని కోరుకుంటూ పోస్ట్ చేసిన ఆడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో సైది రెడ్డిని అభ్యర్థిగా బీజేపీ ప్రకటించింది

లెఫ్ట్ ఎర్త్ డ్యాం దిగువ చెలరేగినమంటలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ ఎర్త్ డ్యాం దిగువ సీపేజ్ లీకేజ్ వాటర్ దగ్గర బుధవారం ఒక్క సారిగా అగ్గి రాజేసుకుని మంటలు చెలరేగాయి.సీపేజ్ లీకేజ్ వాటర్ దగ్గర ఎండిగడ్డి తగలబడి మంటలు చెలరేగడంతో స్థానికులు, ప్రయాణికులు భయాందో ళనకు గురయ్యారు. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అక్కడే ఉన్న ఎస్పీఎఫ్ సిబ్బంది మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి అగ్నిమాపక శాఖ సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు.గతంలో సాగర్ డ్యామ్‌కు ఎడమవైపు ఉన్న ఎర్త్ డ్యామ్ ప్రదేశంలో పర్యాటకుల దృష్ట్యా ఆహ్లాదం నిమిత్తం రెండున్నర కిలోమీటర్ల మేర లక్షలు వెచ్చించి కార్పెట్ గడ్డిని ఏర్పాటు చేశారు.వాటి నిర్వహణ లేకపోవడంతో కార్పెట్ గడ్డి పూర్తిగా ఎండిపోయింది. వర్షం పడిన సమయంలో పచ్చబడినా, ప్రతిఏటా వేసవిలో ఈ గడ్డి కాలిపోతోంది.



గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వాలి

- రామావత్ శ్రీను నాయక్

నవతెలంగాణ-మర్రిగూడ

కాంగ్రెస్ ప్రభుత్వం లో గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వాలని ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రామావత్ శ్రీను నాయక్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్న నేటికీ గిరిజన సామాజిక వర్గం అభివృద్ధిలో ఎంతో వెనుకబడి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజనులను పార్టీ బలోపేతానికి జెండాలను పట్టిస్తున్నారే తప్ప పదవులలో వారికి స్థానం తగ్గటం లేదని పేర్కొన్నారు.అత్యంత వెనుకబడిన లంబాడి సామాజిక వర్గం అభివృద్ధి చెందాలంటే ఆ వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

మిర్యాలగూడ ఆర్డీవోగా శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఆర్డీవో గా జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా పనిచేస్తున్న జి శ్రీనివాసరావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన ఆర్డీవో చెన్నయ్య ను జగిత్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా (ల్యాండ్ ఆక్విజేషన్) బదిలీ చేశారు. కొత్త ఆర్డీవో శ్రీనివాసరావు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఎస్ఐ నారాయణరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నారాయణరెడ్డిని బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల మాజీ ఉపాధ్యాక్షుడు బద్దగల వెంకన్న , అల్వాల మాజీ సర్పంచ్ పెంకిస్ పాపిరెడ్డికాంగ్రెస్ సీనియర్ నాయకులు సురిగే లింగయ్య ,ఎల్లాపురం గ్రామ శాఖ అధ్యక్షులు రావులపాటి సైదులు ,అల్వాల గ్రామ శాఖ అధ్యక్షులు నాంపల్లి సైదులు ,శ్రీనివాస్ రెడ్డిపాల్గొన్నారు .



ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లూ చేయాలి

- ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై రెండు రోజుల్లో నివేదిక ఇవ్వాలి
- 12 డి పై శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎస్పీ చందనా దీప్తితో కలిసి ఏఆర్వోలు, పోలీసు అధికారులతో పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, ర్యాంపులు, విద్యుత్తు, ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని, ఆక్సీలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై 2 రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. ఎక్కడైనా పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్చాల్సి వస్తే రెండు రోజుల్లో తెలియజేయాలని చెప్పారు. మరోసారి బిఎల్ఓ నియామకాలను సరిచూసుకోవాలని, ఎవరైనా బదిలీ అయి ఉంటే ఆ మార్పులు అన్నింటిని సరిచేసి నివేదిక సమర్పించాలన్నారు. హోం ఓటింగ్ కు సంబంధించి ఎన్నికల కమిషన్ ఈ విడత 85 ఏండ్లకు పెంచినందున 12 డి పై శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై పోలీసు అధికారులతో చర్చించి రూపొందించాలన్నారు. సెక్టోరల్ అధికారులను ముందే గుర్తించి సిద్ధం చేసుకోవాలన్నారు. సెక్టార్ల అధికారులు వారికి కేటాయించిన సెక్టర్లను మూడుసార్లు పోలీసు అధికారులతో కలిసి సందర్శించాలని తెలిపారు. ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ నామినేషన్లు ఇతర సమయాలలో బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలను సైతం దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఆర్వోలు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అటెండర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు

చినపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



ఇందిరా క్రాంతి పథకంలో భాగంగా ఏర్పడిన మండల మహిళ సమైక్య కార్యాలయాల్లో 20 ఏండ్లుగా పనిచేస్తున్న అటెండర్స్‌కు కనీస వేతనం రూ. 18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల మహిళా సమైక్యలో పనిచేస్తున్న అటెండర్స్ కు కనీస వేతనం18000 ఇవ్వాలని కోరుతూ బుధవారం డీఆర్‌డీఏ పీడీ టి.నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20ఏండ్ల క్రితం మండల మహిళా సమైక్యలు ఏర్పడినప్పుడు మండల మహిళా సమైక్య ద్వారా తీర్మానం చేసుకొని వారిని నియమించారని అప్పటినుండి ఇప్పటివరకు తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లాలో అన్ని మండలాల్లో ఒకే రకంగా వేతనాలు లేవని ఒక మండలంలో రూ.1500, మరో మండలంలో 6000 ఇస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా వీరికి కనీస వేతనాలు, గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పులకరం నారాయణ, కూరెళ్ల యాదగిరి, జిల్లా నాయకులు ఏకూరి లింగమ్మ, బి. మణమ్మ, దాసరి సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మసైర్థ్యంతో పరీక్షలు రాయాలి

నవతెలంగాణ -శాలిగౌరారం

విద్యార్థులు ఎటువంటి భయం లేకుండా అత్మసైర్థ్యం తో పరీక్షలు రాయాలని జిల్లా లయన్స్ క్లబ్ యూత్ చైర్మెన్ మోటివేటర్ రేపాల మదన్ మోహన్,జిల్లా లయన్స్ క్లబ్ హంగర్ రిలీఫ్ చైర్ పర్సన్ కెవి .ప్రసాద్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కస్తూరిబాయి గురుకుల బాలికల పాఠశాలలో పరీక్షల భయం అనే అంశం పై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక క్రమపద్ధతి లో చదువుతూ, పౌష్టికాహారం తీసుకుంటూ ఉపాధ్యాయులు చెప్పిన చిట్కాలను పాటించి పరీక్షలకు సంసిద్దత కావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉమారాణి, లయన్స్ క్లబ్ చార్టర్ ప్రసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు దునక వెంకన్న, కోశాధికారి గుండ్ల రామ్మూర్తి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమస్యలను అధిగమించేందుకు అవగాహన కల్పించాలి

- ప్రజా పాలన సేవా కేంద్రాల వద్ద బ్యానర్లను ఏర్పాటు చేయాలి
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నవ తెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పీజీగ్యాస్ పొందేందుకు ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను అధిగమించేందుకు ప్రజా పాలన సేవా కేంద్రాల వద్ద వినియోగదారులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం ఆయన తన చాంబర్లో మహాలక్ష్మి పథకం కింద సబ్సిడీపై ఎల్పీజీ గ్యాస్ పొందే వినియోగదారులకు ఏర్పడుతున్న సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించే విషయమై పౌరసరఫరాల అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సేల్స్ మెన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్సిడీ గ్యాస్ పొందేందుకు వినియోగదారులు వారి పూర్తి వివరాలను అప్‌డెట్ చేసుకోవాల్సి ఉండగా, డేటా మ్యాచ్ కాకపోవడం, ఆధార్ కార్డు అప్‌డెట్ కాకపోవడం, ఈకేవైసీ బ్యాంక్ అకౌంట్‌కు అనుసంధానం చేయకపోవడం వంటి కారణాల వల్ల డేటా అప్ డేట్ చేయలేకపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. లబ్ధిదారులకు పూర్తిగా ఈ అంశాలపై అవగాహన కలిగే విధంగా అన్ని ప్రజాపాలన సేవా కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని గ్యాస్ డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ నాగేశ్వరరావు, డిప్యూటీ తహసిల్దార్ విజయ, సివిల్ సప్లై సిబ్బంది పాల్గొన్నారు.

సమయ స్ఫూర్తితో పరీక్షలు రాయాలి

నవతెలంగాణ -పెద్దవూర



పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా సమయస్ఫూర్తితో పరీక్షలు రాసి మంచి జీపీఏ సాధించాలని వెల్మగూడెం జెడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వ హిమావంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండలం లోనివెల్మగూడెం జెడ్పీ హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మందాడి నరేందర్ రెడ్డి అందించిన పరీక్ష కిట్స్ పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థి జీవితంలో 10వ తరగతి పరీక్షలు అత్యంత కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, ఫౌండేషన్ సభ్యులు రాజేష్, పరమేష్, జయకృష్ణ, రాజాక్, ఉపాధ్యాయులు వసంత కుమార్, రామకృష్ణ రెడ్డి, మహేష్, కృష్ణబాబు, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలనాథ స్వామి కల్యాణ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -చిట్యాల టౌన్

మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కల్యాణ పోస్టర్‌ను బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ నెల19న కల్యాణం, 20న ఉదయం రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. రథోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరుకానున్నట్టు దేవస్థాన చైర్మెన్ ఓర్సు రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కాట%శీ% వెంకటేశం , మాజీ సర్పంచ్ కందిమల్ల శిశుపాల్ రెడ్డి , నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్ ,గంటల రవీందర్ రెడ్డి, నీలకంఠం లింగస్వామి, ఏదుల అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని (సూర్యాపేట, నల్లగొండ) తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 6 నుండి9 తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు కోరుతున్నట్టు ఆర్సీఓ అరుణకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 లోగా ఓఓఓ.ంఓఓీవఱం.ఖఓ.ఱఅ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 21న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

ఘనంగా మొల్ల జయంతి

నవతెలంగాణ- చిట్యాల టౌన్

తొలి తెలుగు కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా బుధవారం పట్టణకేంద్రంలోని శ్రీభవని కుమ్మరి సంఘం కార్యాలయంలో ఆమె చిత్రపటానికి ఆ సంఘం అధ్యక్షులు కమ్మంపాటి నర్సింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం గౌరవ అధ్యక్షులు బొడ్డు పెళ్లి చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు ఆరూరి సత్తయ్య ,అరూరి శ్రీనివాస్ ,కోశాధికారి ఖమ్మంపాటి నరసింహ, ముఖ్య సలహాదారుడు ఊట్కూరు బాలకృష్ణ, ఆరూరి భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | మార్చి 14. 2024 | www.navatelangana.com

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-నేరేడుచర్ల



అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై రవీందర్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం..మృతుడు అరూరి. శ్రీను(35) కుమ్మరి కులస్తుడు.టీ స్టాల్ నడిపిస్తుంటాడు. నేరేడుచర్ల శివారులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమీపంలో ఉన్న పొలాల వద్ద మృతి చెంది ఉన్నాడు.అతని అన్న అరూరి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రయినేజీ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలపరిధిలోని ఫత్తేపురం గ్రామంలో ఈజీఎస్ ఫండ్స్‌తో నిర్మిస్తున్న డ్రయినేజీపనులను కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు కొనతం చిన్నవెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నూకల రాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల వెంకారెడ్డి, కొనిగంటి సోమిరెడ్డి, నారాయణ, వెంకట్‌రెడ్డి, మచ్చ గోపాల్, మహేశ్, సుందరయ్య, మచ్చ పెద్దశ్రీను పాల్గొన్నారు.





హనుమంతరావు సహకారం అభినందనీయం

- ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌడం హనుమంతరావు చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే ఉత్తమ్‌పద్మావతిరెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని ద్వారకుంట గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను గమనించి హనుమంతరావు ఉచిత మంచినీటి ట్యాంకర్‌ను ఏర్పాటు చేయగా ఆమె ప్రారంభించి మాట్లాడారు.గ్రామంలో తాను ఇప్పటికే మంచినీటిఎద్దడిని నివారించేందుకు నిధులు మంజూరు చేశానని తెలిపారు.ప్రభుత్వానికి తోడుగా ప్రజలకు సేవలందించేందుకు హనుమంతరావు ముందుకురావడం అభినందనీయమన్నారు.గ్రామంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఆయన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు వరప్రసాద్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు పత్తిపాక వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, పారసీతయ్య,ఎంపీపీ మల్లెలరాణి, జెడ్పీటీసీ కృష్ణకుమారి, తొండాపు సతీష్,మాజీ సర్పంచ్ గద్దల వెంకటేశ్వర్లు, ఖలీల్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సహజ నైపుణ్య పరీక్షలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎస్సార్ ప్రైమ్‌స్కూల్‌లో కేలోఇండియా రేసింగ్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ ఆధ్వర్యంలో సహజ నైపుణ్య పరీక్షలను బుధవారం నిర్వహించారు. క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలను సీనియర్ కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నర్సింహారావు, ప్రైమ్ స్కూల్ జోనల్ ఇన్‌చార్జి రణధీర్, ప్రిన్సిపాల్ మునీర్,ఏఓ రఫీ, పీఈటీ సతీష్, సైదులు ప్రేమ్,స్వరూప,లక్ష్మణ్,కుమారి, సైదాబీ,శ్రావణి,సురేష్ కుమార్, ఆంజనేయులు, మస్తాన్, శివప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం,మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి

రాష్ట్రంలోని అన్ని కులాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కార్పొరేషన్లను ఏర్పాటుచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మందులసామేలు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుడి మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

పట్టణంలోని ఎన్జీవో కాలనీకి చెందిన తాపీమేస్త్రి కామేపల్లి రాంబాబు (43) అనారోగ్యంతో బుధవారం మృతి చెందడం పట్ల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. స్థానికంగా మృతదేహానికి పూలమాలలు వేసి బాధిత కుటుంబసభ్యులకు రూ.5వేల ర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు శీలం వేణు, ప్రధానకార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, కోశాధికారి కంచుపాటి రాంబాబు, ఐయితగాని నర్సింహారావు,నాగేశ్వర్‌రావు, గండు వీరబాబు, బుద్ధి నర్సింహారావు, నరేశ్, కర్నాకర్, మీరా, పద్మ పాల్గొన్నారు.



ఘనంగా మొల్లమాంబ జయంతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలకేంద్రంలో తొలితెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతిని బుధవారం తెలంగాణ కుమ్మర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఠం రవీందర్ అధ్యక్షతన సూర్యాపేట జిల్లా కన్వీనర్ నీలకంఠం జయరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దండ సునంధవెంకట్‌రెడ్డి, మహిళా నాయకురాలు నీలకంఠం వేదవతి, నీలకంఠం ధరణి, కుమ్మరనాయకులు నీలకంఠం శ్రీను, నీలకంఠం సత్యం, నీలకంఠంవెంకన్న, నీలకంఠంవీరేంద్రనాథ్, నీలకంఠం లీలావతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల ప్రధానకార్యదర్శిగా కొమ్ము నవీన్

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎన్ఎస్‌యూఐ మండల ప్రధాన కార్యదర్శిగా మున్సిపల్ పరిధిలోని నందాపురం గ్రామానికి చెందిన కొమ్ము నవీన్‌ను నియమిస్తూ ఆ ఆ సంఘం ల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ బుధవారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరు అంబేద్కర్‌తో పాటు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్‌కు, మండల అధ్యక్షులు వెంకట్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని దూపహాడ్ గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది.ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం.. నేరెడుచేర్ల మండలం మేడారం గ్రామానికి చెందిన మామిడి నాగయ్య(43) అదే గ్రామానికి చెందిన కొల హుస్సేన్ ఇరువురు సూర్యాపేటలో సుతారి పని ముగించుకొని ఇంటికెళ్తూ మండలపరిధిలోని దూపహాడ్ గ్రామశివారులో ఎదురుగా వస్తున్న వాహనపు లైట్‌కు కనిపించకపోవడంతో రోడ్డుపై ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుండి ఢీకొనగా నాగయ్య తలకు, ఛాతికి బలమైన గాయాలయ్యాయి.వెంటనే అతన్ని చికిత్సనిమిత్తం ప్రభుత్వ అంబులెన్సులో సూర్యాపేట ఏరియాస్పత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు.వెనుక కూర్చున్న వ్యక్తికి కూడా స్వల్ప గాయాలయ్యాయి.మృతునికి భార్య, ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. మృతుని భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి,గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.బుధవారం మండలకేంద్రంతో పాటు మండలపరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.రహదారుల నిర్మాణం కోసం వెలుగుపల్లి నుండి కాశీతండా,పర్సాయపల్లి వరకు రూ.6 కోట్లు, తుంగతుర్తి మండలకేంద్రం నుండి రావులపల్లి వరకు రూ.20కోట్లు, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో రూ.12 లక్షల వ్యయంతో నూతన ల్యాబ్,అదేవిధంగా నూతన భవనంలో సహకార సొసైటీని ప్రారంభించారు.కొన్నేండ్లుగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు రోడ్డు వేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్టుగా తన దృష్టికి రాగా వెంటనే రూ.10 లక్షల వ్యయంతో నూతన సీసీరోడ్డు ఏర్పాటు చేశామన్నారు.పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నట్టయితే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని ప్రిన్సిపాల్ శ్యామలతకు హామీ ఇచ్చారు.పంటపొలాలకు నీటితో ఏ విధంగా సంబంధం ఉంటుందో,తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌తో తనకు అలాంటి సంబంధం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, ఆర్అండ్‌బీ డీఈ పద్మావతి,ఏఈ యుగంధర్‌రావు,కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్,జిల్లా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధకిషన్‌రావు, పార్టీ మండలఅధ్యక్షులు దొంగరి గోవర్ధన్,ఓరుగంటి సత్యనారాయణ,కొండ నాగరాజు,మండల యూత్ అధ్యక్షులు గంగరాజు,పట్టణ అధ్యక్షులు రాంబాబు,గుండగాని మహేందర్,పెండెం రామ్మూర్తి,మనోహర్‌రావు పాల్గొన్నారు.



ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలకేంద్రంలో ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయి.మండలకేంద్రంలోని రెండు పరీక్షాకేంద్రాల్లో అనంతారం మోడల్ కళాశాలలో జనరల్ విభాగంలో 90 విద్యార్థులకు గాను 63 మంది విద్యార్థులు హాజరై 27 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని,ఒకేషనల్ విభాగంలో 75 మంది విద్యార్థలకు గాను 63 మంది విద్యార్థులు హాజరై 12 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని అని కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ వేముల బాలరాజు అన్నారు. తిరుమల సహకార జూనియర్ కళాశాలలో 201 మంది విద్యార్థులకుగాను 192 మంది విద్యార్థులు హాజరై 09 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ గుమ్మడవెల్లి హయగ్రీవమూర్తి అన్నారు ఈ సందర్భంగా కళాశాలల సీఎస్, డీవోలు రమేష్, అశోక్ మాట్లాడుతూ మొదటి రోజు నుంచి చివరి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని తెలిపారు.

వృద్ధాశ్రమానికి కుర్చీలు, టేబుళ్లు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రేమ సదనం అనాథ వృద్ధాశ్రమానికి దాత లయన్ ఎనుగుల నాగన్న పద్మ పెండ్లిరోజు సందర్భంగా దాత నాగన్నయాదవ్ సహాయంతో కుర్చీలు,టేబుళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మందడి పద్మారెడ్డి, కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, మాజీ కార్యదర్శి ఐతా శ్రీనివాస్, లయన్ గణేష్, లయన్‌లక్ష్మణ్,లయన్ సోమేశ్, ఆశ్రమం ఇన్‌చార్జి పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని వినతి



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ రూ.7200 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు.ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కోదాడకు వెళ్తున్న సందర్భంగా బుధవారం స్థానిక ఎస్వీ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రికి పలుసమస్యలను వివరించారు.మూడేండ్లుగా స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్, మెస్,కాస్మోటిక్‌చార్జీల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే బకాయిలను విడుదల చేయాలని కోరారు.అదేవిధంగా జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు కళాశాల ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాయని, ఇప్పటికైనా ఎస్వీ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, అక్కెనపల్లి వినయ్, కంపసాటి విష్ణు, తన్వేష్ తదితరులు ఉన్నారు.

గుండెపురి జెడ్పీహెచ్‌ఎస్‌లో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవతరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు.హిందీపండిట్ ఆనందభాస్కర్ టెన్త్ విద్యార్థులకు పరీక్షాసామగ్రి, పరీక్షాప్యాడ్, స్కేళ్లు,పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య,హెచ్ఎం రామారావు,ఉపాధ్యాయులు సోమయ్య,లక్ష్మణ్, రవి, మహేష్,స్వరూప పాల్గొన్నారు.

'హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమించాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

హక్కుల సాధన కోసం మహిళలు ఉద్యమించాలని ఎన్‌పీఆర్డీ జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక అంబేద్కర్‌నగర్‌లో వికలాంగ మహిళలను సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లవుతున్నా మహిళల పట్ల సమాజం చిన్నచూపు చూస్తుందన్నారు.ఈనెల 23,24వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగే తొలి మహిళా వికలాంగుల రాష్ట్ర సదస్సు ఉంటుం దన్నారు. సదస్సుకు పెద్దఎత్తున వికలాంగ మహిళలు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వికలాంగ మహిళలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయవేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు శిరంశెట్టి రామారావు, నాయకురాలు వెంకటమ్మ, మల్లమ్మఎల్లమ్మ కవిత, పద్మ పాల్గొన్నారు.



జిల్లాలో కరువు మండలాలను ప్రకటించాలి

- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలుగాణ-మఠంపల్లి

తీవ్రవర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, వెంటనే జిల్లాలో కరువు మండలాలను ప్రకటించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మట్టిపల్లి సైదులు కోరారు.బుధవారం మండలపరిధిలోని చౌటపల్లి గ్రామంలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. హుజూర్‌నగర్ ప్రాంతంలో నీరు లేకపోవడంతో వేలాది ఎకరాల్లో పంటపొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం ఎకరాకు రూ.20వేల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.కరువులో రైతులను, వ్యవసాయ కార్మికులను, చేతి వృత్తుదారులను ఆదుకునేందుకు కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు.ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, రైతుసంఘం జిల్లా నాయకులు శాగంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, సోమపంగ జానయ్య నారసాని వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, పొడిశెట్టి రాము, రైతు సంఘం మండల కార్యదర్శి కె.వెంకట్‌రెడ్డి, నాయకులు ఇరిగల వెంకట్‌రెడ్డి, మోదుగు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వపరిపాలనా దినోత్సవంతో స్వీయఅనుభవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

పాఠశాలలోస్వపరిపాలన దినోత్సవం నిర్వహించడం వలన విద్యార్థులలో చదువుతోపాటు స్వీయ అనుభవం పెంపొందుతుందని అంజలి స్కూల్ ప్రిన్సిపాల్ అలక సైదిరెడ్డి కరస్పాండెంట్ సుంకరి క్రాంతికుమార్ అన్నారు బుధవారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలనా దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పాత్రలో పోషించిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, నాగప్రసాద్, యాకూబ్,నాగరాజు, జనార్దన్, రాము, శ్రీనివాస్‌రెడ్డి, ఆదినారాయణ ,సతీష్ పాల్గొన్నారు.

ఉద్యోగులు ఐక్యతతో పనిచేయాలి

- జిల్లాకు అవార్డులు రావడం ఉద్యోగుల పాత్ర కీలకం
- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఉద్యోగులు ఐక్యతగా పనిచేస్తూ మెరుగైన సేవలందిస్తున్నారని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని టీఎన్జీవోఎస్ డైరీ, క్యాలెండర్లను అదనపు కలెక్టర్ రెవెన్యూ లతతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విధులలో మెరుగైన సేవలందిస్తున్నారన్నారు.వారి సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాకు అవార్డులు అందుతున్న తరుణంలో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కే.జానిమియా, కార్యదర్శి దున్నశ్యామ్, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.



'అవినీతిరహిత సమాజ నిర్మాణమే ఆప్ లక్ష్యం'

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అవినీతి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ నిరంతర పోరాటాలు నిర్వహిస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇందారపు రాజమల్లయ్య అన్నారు.పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా తుంగతుర్తి నియోజక వర్గం తిరుమలగిరి గ్రామానికి చెందిన దుంపల మురళీధర్‌రెడ్డిని నియమిస్తూ బుధవారం జిల్లా కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కెళ్ళపల్లి శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి మెరుగు విక్రమెండ్ కుమార్, కోశాధికారి గ్యార అంజయ్య, యూత్ అధ్యక్షులు తక్కెళ్ళపల్లి ప్రశాంత్, జాయింట్ సెక్రెటరీ సుంచు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మంగళవారం నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించడం పట్ల సూర్యాపేట జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య బుధవారం హర్షం వ్యక్తం చేశారు.నిర్ణయం పట్ల సీఎం రేవంత్‌రెడ్డికి, సహచర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి, అందుకు కృషి చేసిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.



తిరుమలగిరిలో...

హుజూర్‌నగర్ :కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వంద రోజుల్లోనే రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి వ్యక్తం చేశారు.ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల రాష్ట్రవ్యాప్తంగా పేద ఆర్యవైశ్యులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

నేరేడుచర్ల: మండలకేంద్రంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్‌రావు, పాల్వాయి రమేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాచకొండ విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు కందిబండవాసంతి, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరిఅంజయ్య, రాచకొండశ్రీనివాసరావు, పోలావిశ్వనాథం, కందిబండశ్రీనివాసరావు, గొల్లసుధాకర్, గరిణె అరుణకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్‌చైర్మెన్ అలక సరిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మెన్ చిత్తనూరిసత్యనారాయణ, వాసవి క్లబ్ జోన్ చైర్మెన్ కొత్త లక్ష్మణ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లి ప్రసన్నలక్ష్మీ, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...



నేరేడుచర్లలో..

నేడు హుజూర్‌నగర్‌లో మంత్రుల పర్యటన

నవతెలంగాణ-హుజూర్‌నగర్

భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హుజూర్‌నగర్‌లో గురువారం పర్యటించనున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి అన్నారు.మంత్రుల పర్యటన ఏర్పాట్లను వారు బుధవారం పరిశీలించారు.పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద రూ.74 కోట్ల 80 లక్షలతో హౌసింగ్ కాలనీ వద్ద మిగిలిపోయిన 2160 ఇండ్లను పునర్ ప్రారంభించి పైలాన్‌ను మంత్రులు ఆవిష్కరించనున్నట్టు తెలిపారు.మఠంపల్లి మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్టు తెలిపారు.

గ్రామాల్లో అధికారులు నిబద్ధతతో పనిచేయాలి

నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని వివిధ గ్రామాలలో పనిచేసే అధికారులు నిబద్ధతతో పనిచేసి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఎంపీడీఓ సంతోష్‌కుమార్ అన్నారు.బుధవారం మండలంలోని తిరుమలగిరి (జీ)లో గ్రామ పంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ సెంటర్, నర్సరీ, ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఉపాధికూలీలతో పోస్టల్ అకౌంటు తీసే విధానాన్ని పరిశీలించారు.పదవ తరగతి పరీక్షలు ఈ నెల 18వ తేదీ నుండి ప్రారంభమవుతున్నందున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పాఠశాల గదులు పరిశీలించి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోటిరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ జలంధర్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

బార్ అసోసియేషన్‌కు ఎమ్మెల్యే కుంభం



నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కేంద్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్లలో లా డిగ్రీ పూర్తి చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎడమ ప్రవీణ్ సభ్యత్వం తీసుకున్న సందర్భంగా, భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సభ్యత కార్యక్రమంలో పాల్గొన్నారు.బార అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, ప్రధాన కార్యదర్శి సిహేచ్.రాజశేఖర్ రెడ్డి,ఏ.పీ.పీ గుండ్ల స్వామి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు విద్యాసాగర్, ఎండీ.వసీం, వర్మ పాల్గొన్నారు

మహిళలు సమస్యలను స్వతహాగానే ఎదుర్కోవాలి

- ఎన్ఫోర్స్ మెంట్ అడిషనల్ డైరక్టర్ కోమలి



నవతెలంగాణ-రామన్నపేట

మహిళలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను స్వతహాగానే పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని ఎన్ఫోర్స్ మెంట్ అడిషనల్ డైరక్టర్ కోమలి సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రిన్సిపల్ డాక్టర్ రాహత్ ఖానమ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ డా. సుంకర రమా దేవి పరిరక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కే అనిత, రమాదేవి,ఇందిర, సరిత, శ్రీదేవి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు కసరత్తు

- జిల్లాలో 816 పోలింగ్ కేంద్రాలు, 6,51,121 మంది ఓటర్లు

నవతెలంగాణ-భువనగిరి

రానున్న పార్లమెంటు ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇప్పటికే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై పోలింగ్ కేంద్రాలు ఓటర్ల సంఖ్య, కొత్త పోలింగ్ కేంద్రాలు మార్పులపై చర్చించి నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే ప్రకటన విడుదల కానుంది. ఆ మేరకు ముందస్తుగానే ఎన్నికల ప్రక్రియ పనులు పూర్తి చేయనున్నారు. ఎన్నికల నిబంధన నామినేషన్లు ఉపసంహరణ అభ్యర్థుల తుది జాబితా తదితర అంశాలపై ఎన్నికల కమిషన్ వివరాలను ఎన్నికల అధికారులకు వివరించారు. ఇక పోలింగ్ బూత్ అధికారులకు శిక్షణ ఇవ్వరున్నారు. ఓటింగ్ శాతం పెరిగే విధంగా ప్రజల్లో అవగాహన కల్పించనున్నారు.

816 పోలింగ్ కేంద్రాలు, 6,51, 121 మంది ఓటర్లు

జిల్లాలో భువనగిరి, ఆలేరు, మునుగోడు (చౌటుప్పల్, నారాయణపూర్) నకిరేకల్ (రామన్నపేట), తుంగతుర్తి (మోత్కూర్, అడ్డగూడూరు) నియోజక వర్గాలకు సంబంధించి 812 పోలింగ్ కేంద్రాలలో 3 పోలింగ్ కేంద్రాలు లొకేషన్ మార్పు చేయనున్నారు.



మరో4 కొత్త అనుబంధ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో హేతుబద్ధీకరణ తరువాత 816 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఈ అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి గత ఫిబ్రవరి 24 తేదీన ముసాయిదా ఓటర్ల ప్రచురణ ప్రకారం మొత్తం 6 లక్షల 51 వేల 121 మంది ఓటర్లు ఉన్నారు..

తప్పులు లేని జాబితా..

రాబోయే పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ స్పెషల్, సంభరి డివిజన్, కార్డ్స్ ప్రింటింగ్ అవగాహన కలిగించడంతోపాటు ఎలాంటి తప్పులు లేని జాబితాను రూపొందించడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టారు.

మాన్ పవర్ మేనేజ్మెంట్ సంబంధించి ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది వివరాలను ఆన్లైన్ నమోదు పూర్తి చేయనున్నారు. ఓటరు అవగాహన, ఓటు హక్కు వినియోగంపై, విద్యాసంస్థలలో యువతకు అవగాహన ఓటింగ్ శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను రూపొందించారు. పార్లమెంట్ పరిధిలోని రూట్ మ్యాప్‌తో పాటు సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించారు. ఎన్నికల షెడ్యూలు ప్రకటించిన తేదీ నుండి వెంటనే ఎన్నికల నిబంధన పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఎన్నికల నిర్వహణ బందోబస్తు పోలీస్ సిబ్బంది రాండమైజేషన్ ఏర్పాటు చేయనున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, వీడియో వీవింగ్ స్క్వాడ్ టీముల వాహనాలలో వెబ్ కేమరాలు, జీపీఎస్ సిస్టం అందుబాటులోకి తేనున్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే హెూమ్ ఓటింగ్ కోసం పోలింగ్ బూత్ సెటప్ చేయనున్నారు.



విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని శ్రీ గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి, శ్రీ గాయత్రి ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి తెలిపారు. బుధవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి హై స్కూల్ లో రెండో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురును ఆకర్షించాయి. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. పదవ తరగతిలో 10/10 సాధించాలని విద్యార్థులకు తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి త్రిశాల దేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మత్స్యావతారంలో ఊరేగిన నరసింహుడు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారిని మత్స్య అవతార సేవలో అలంకరించి ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా మాడ వీధుల్లో ఊరేగించారు. భగవానుని అవతారాలలో మొదటిది మత్స్య అవతారంగా తెలిపారు. పూర్వం సోమకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మ నిదురిస్తున్న సమయంలో చతుర్వేదములను అపహరించి సముద్ర గర్భంలో దాచుకొనగా వేదముల సహకారం లేక బ్రహ్మ సృష్టికర్యము నిలిచిపోయినది. అప్పుడు విష్ణుమూర్తి మత్స్యరూపం దాల్చి సోమకాసురుని సంహరించి వేదములను బ్రహ్మదేవునికి అందించాడని పురాణాలు పేర్కొంటున్నాయి. అంతకుముందు ఆలయంలో నిత్య ఆరాధన అనంతరం స్వామివారి శేష వాన సేవ తిరు వీధుల్లో ఊరేగించారు .ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త నరసింహా మూర్తి, ఈవో రామకృష్ణారావుతో పాటు అధికారులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం విజయపాల్ రెడ్డి హైదరాబాద్ వారితో ఉచిత వైద్య శిబిరాన్ని కొండపైన ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించారు.

ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జాహంగీర్

నవతెలంగాణ-బీబీనగర్

బీబీనగర్ ఏయిమ్స్ ఆస్పత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సేవలు ప్రజలకు అందించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జాహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ జిల్లా కమిటీ బృందంతో కలిసి ఎయిమ్స్ హాస్పటల్ సందర్శించారు. సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ ఏయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్యం ఎప్పుడు అందిస్తారని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పూర్తిస్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకొస్తే యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు మరొక ఐదు జిల్లాల ప్రజలు వైద్య సేవలు పొందుతారని అన్నారు. రోజుకు 1500 మంది పైగా రోగులు ఆసుపత్రికి వస్తున్నారని కేవలం 6 కౌంటర్లు మాత్రమే ఉండడం వల్ల రద్దీ పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎయిమ్స్ లో అవుట్సోర్సింగ్ కాంట్రాక్టు పేరున జరుగుతున్న ఉద్యోగ భర్తీపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఎయిమ్స్ లో 41 డిపార్ట్మెంట్ లో సేవలు అందించాల్సిఉంటే కేవలం 30 విభాగాల్లో మాత్రమే సేవలు అందుతున్నాయని మిగతా వాటికి కూడా త్వరితగతిన సేవలు అందేలా చెరోవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ్మ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి బండారు శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు కేటాయించాలని ధర్నా



నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో సర్వేనెంబర్ 28లో 76 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంటి స్థలాలకు కేటాయించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ గత సంవత్సరం నుండి హన్మాపురం గ్రామంలో సర్వేనెంబర్ 28 లో 76 ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉన్నదని, ఇట్టి స్థలంలో గ్రామ ప్రజలు ఇంటి నివేషణ స్థలాలు కావాలని వ్యక్తిగత దరఖాస్తులు పెట్టుకున్నారన్నారు. ఇప్పటికే గ్రామ ప్రజలు నివేషణస్థలాలు కోసంహద్దులు పెట్టుకున్నారని అన్నారు. ఈరోజు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ధర్నా నిర్వహించి స్పెషల్ కలెక్టర్ జయశ్రీకి మెమోరాండం సమర్పించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇల్లు వెంటనే కేటాయించాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్ నాగపురి యాదగిరి, మారగోని ప్రవీణ్ కుమార్ బండారి ప్రభాకర్ రవీందర్ రెడ్డి నరసింహ, ఏనుగు సుస్మిత పత్తి వెంకటమ్మ సుధారాణి బండి లలిత, స్వర్ణలత కలమ్మలు పాల్గొన్నారు.

పేదప్రజల కలల సాకారానికి సీఎం కృషి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద ప్రజల 20 ఏళ్ల కళను సహకారం చేస్తూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం బీసీ కాలనీ వాసుల 20 ఏళ్ల కళను సాకారం చేస్తూ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన 58 మంది లబ్ధిదారులకు నివాస స్థలాల పట్టాలను బీర్ల ఐలయ్య పంపిణీ చేసి మాట్లాడారు. కాలనీలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి సహకరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. సర్వేనెంబర్ 1026లోని ప్రభుత్వ భూమిలో అక్రమ కబ్జాదారులు ఎవరైనా ఉన్నట్లయితే విచారణ జరిపించి ప్రభుత్వ భూమిని కాపాడడంలో సహకరిస్తానని తెలిపారు. మీడియా విలేకరులకు ప్రభుత్వ భూమి ప్లాట్ల పంపిణీలో అడ్డంకిగా ఉన్న ప్రైవేటు వ్యక్తులు వేసిన కోర్టుకేసును వికెట్ చేయడంలో ప్రభుత్వం తరఫున సహకరిస్తానని



హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల ఎంపీపీ అశోక్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జనగామ ఉపేందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, ఎజాజ్, భాస్కర్, యాదగిరి, సంపత్, బాబా లబ్ధిదారులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలంలోని వేల్పుపల్లి నుండి జంగారెడ్డి కుంట, జంగారెడ్డికుంట నుండి గుర్జవానికుంటా వరకు బీటీ రోడ్డు పనులకు అదేవిధంగా చిన్న లక్ష్మాపూర్ పరిధి పొట్టిమర్రి తాండ నుండి నాగాయపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు పనులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దతండా, పిర్యాతాండలో సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తాండలు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాడు మధుసూదన్ రెడ్డి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దానవత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి మండల మహిళా అధ్యక్షురాలు అయినాల చైతన్య మహేందర్ రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు మండల స్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కార్యదర్శిగా శివకృష్ణ గౌడ్

నవతెలంగాణ రామన్నపేట



రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణగౌడ్ ను పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ బుధవారం ఈ మేరకు ఉత్తర్వులను జారీ చేసి, నీ అమ్మక పత్రాన్ని అందజేశారు. శివకృష్ణ రామన్నపేట మండల అధ్యక్ష పదవితోపాటు, పార్టీలో పలు బాధ్యతలను నిర్వహించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శాయశక్తుల కృషి చేస్తానని, కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి పాటుపడతానని అని తెలిపారు. ఆయన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఈనెల 18వ తేదీ నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 18 వ తేదీ నుండి వచ్చే ఏప్రిల్ 2వ తేదీ వరకు జిల్లాలో 51 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించబడుతాయని తెలిపారు. పరీక్షల పకడ్బందీ నిర్వహణకు ప్రతి పరీక్షా కేంద్రానికి ఒకటి చొప్పున 51 సెట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మందులతో వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. సకాలంలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఉదయం బస్సుల ఫ్రీక్వెన్సీని పెంచాలని, పరీక్షా కేంద్రాలకు అదనంగా ప్రత్యేక బస్సులను నడపాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ను ఆదేశించారు.

ఆడపిల్లలను రక్షించుకుందాం

- మహిళా సాధికారత జిల్లా అధికారి భార్గవి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని మహిళ సాధికారిక జిల్లా అధికారి భార్గవి అన్నారు. భేటీ జన్మతోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని సర్వేల గ్రామం అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లికి చీరలు ఆడపిల్లలకు ఫ్రాకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల,అంగన్వాడీ టీచర్లు కట్టెల సత్తమ్మ,ఈసం దేవిక,కే. శైలజ,వనజ,ఏఎన్ఎం అండాలు,ముత్యాలు, ఆశా కార్యకర్తలు సఖి కేంద్రం బృందం సభ్యులు పలువురు తల్లులు,శిశువులు పాల్గొన్నారు.



మొల్లమాంబ విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే కుంభం

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా కేంద్రంలోని కుమ్మరివాడలో కవయిత్రి మొల్ల జయంతిని పురస్కరించుకొని శాసనసభ్యులు కుంభ కుంభం అనిల్ కుమార్ రెడ్డి తొలి ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్‌తో కలిసి బుదవారం మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభ మాట్లాడుతూ తొలిసారిగా రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులో రచించిన మొల్లమాంబ మహిళా లోకానికి తలమానికమన్నారు. మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజాపతి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను ఎంబీసీ చైర్మన్ గా ఉన్న సమయంలో బీసీల అభివృద్ధికి ఎంతో కృషి చేశానని చెప్పారు. కుమ్మరుల అభివృద్ధికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలకృష్ణ ప్రజాపతి తుల్జాపూర్ మున్సిపల్ కౌన్సిలర్ పావని ప్రజాపతి జిల్లా అధ్యక్షులు తాడూరు అంజయ్య పట్టణ అధ్యక్షులు తాడూరు అంజయ్య, మేస్త్రి కార్యదర్శి తాడూరు బాల శంకర్, కోశాధికారి తాడూరి రాజ్ కుమార్ లతోపాటు మాజీ కౌన్సిలర్ తాడూరి చంద్రయ్య తాడూరి బిక్షపతి తాడూరి అనిత నరసింహ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ పిసిసి డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్ యువమోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మొల్లమాంబ విగ్రహానికి పూలమాలను వేసి ఆమె జయంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ యాదాద్రి భువనగిరి జోన్ జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో బుధవారం ఉపాధి హామీ కూలీలకు, ప్రజలకు సైబర్ నేరాలపై గేయాల రూపంలో అవగాహన కల్పించారు. సైబర్ నేరం జరిగినట్టు గుర్తిస్తే వెంటనే 1930 నెంబర్ కి కాల్ చేయాలని పోలీస్ జాగృతి కళాబృందం సభ్యులు బండ కృష్ణ తెలిపారు. ఆపద సమయంలో, అపరిచిత వ్యక్తుల సంచారం కనిపించిన, గంజా డ్రగ్స్, గాంజా డ్రగ్స్ ఎవరైనా క్రయ విక్రయాలు జరుపుతున్న వెంటనే పోలీస్ వారికి 100 కాల్‌కు ఫోన్ చేయాలని సూచించారు. తదితర అంశాలపై జాగృతి పోలీస్ కళాబృందం పాటల ద్వారా మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి



నవతెలంగాణ-భువనగిరి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజచంద్రకి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ ఉపాధ్యక్షులు కోళ్ల జహంగీర్‌లు కలిసి వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అట్రాసిటీ కేసులైనటువంటి ఎఫ్ఐఆర్ కాగానే నిందితుని అరెస్టు చేయకుండా జాప్యం చేస్తున్నారని, అట్రాసిటీ కేసు నమోదు కాగానే ఎఫ్ఐఆర్ అయిన నిందితున్ని అరెస్ట్ చేసి శిక్షించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.



వేమన పద్యాలతో విజ్ఞానం

నవతెలంగాణ మోత్కూర్

వేమన పద్యాల పఠనంతో విద్యార్థులకు విజ్ఞానం కలుగుతుందని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి, మోత్కూరు పురపాలిక అధ్యక్షురాలు గుర్రం కవిత అన్నారు. బుధవారం జన విజ్ఞాన వేదిక, ప్రజాభారతి సాహితి, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ సంయుక్త నిర్వహణలో అంగడి బజారులోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేమన ఫౌండేషన్, ఎస్ఎస్‌బిఎస్ కళాశాల అనంతపురం ఆధ్వర్యంలో వేమన పద్య పఠన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతిని ఎం యశ్వంత్ మహర్షి ద్వితీయ బహుమతి అఫియా ముష్కన్, తృతీయ బహుమతి నలిగొండ హర్షవర్ధన్లు గెలుచుకున్నారు. అనంతరం స్థానిక గాంధీనగర్, కాశవాడ ,పద్మశాలి కాలనీ, అంగడి బజార్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయినీలు ప్రమీల, పరమేశ్వరి, లావణ్య, సత్య లలిత, ఉపాధ్యాయినీలు సౌజన్యం ,పుష్ప, జ్యోతి, బి జ్యోతి, లక్ష్మి, రజితలను మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా సన్మానించారు. చారు ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, కార్యక్రమానికి హార్దికతో పాటు అందించిన విశ్రాంత ఉపాధ్యాయులు అవిశెట్టి ఆవిలి మల్లు, ప్రజాభారతి పూర్వ ప్రధాన కార్యదర్శి టి మనోహర్ చారి, ప్రజాభారతి గౌరవాధ్యక్షుడు ఎస్ ఎస్ చారి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సురోజు భాస్కరాచారి ఉన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-అడ్డగూడూరు



మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రహరి గోడ నిర్మాణానికి ఎస్డిఎఫ్ నిధులు రూ.77 లక్షలతో శంకుస్థాపన చేశారు. రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శేషగిరిరావు , ఎంపీడీవో శంకరయ్య , ఎంపీటీసీ పెండిల భారతమ్మ , జిల్లా కోఆప్షన్ నెంబర్ గుండిగ జోసెఫ్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పొలిపోయిన లింగయ్య యాదవ్, కుకునూరు విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న , కస్తూర్బా పాఠశాల ఎస్.ఓ. సరిత , అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-మోత్కూర్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు బుధవారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి హాజరై మాట్లాడారు. తాను కూడా అదే పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్నానని తనతో పాటు ఎంతోమంది చదివి మహనీయులయ్యారని తెలిపారు. పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. మోత్కూర్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతున్నామని, బస్ డిపో ఏర్పాటుకు కృషి చేస్తున్నానని అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీకి 20 కోట్ల నిధులు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని మనకు కావాల్సిన పనులు ఏర్పాటు చేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత, లక్ష్మీనరసింహారెడ్డి, కమిషనర్ బి శ్రీకాంత్, కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

ఘనంగా కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ - నిడమనూరు

పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి కల్యాణ మహోత్సవం మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటుస్వామీ వారి ఉత్సవాలు స్థానిక ఎంపీటీసీ విశ్వ నాదుల రాణి రమేష్ అధ్వర్యంలో నిర్వహించారు. ఆనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు కొల్లోజు అశోక్ ఆలయ కమిటీ పెద్దలు విశ్వనాధుల బ్రహ్మాచారి తుడుమిళ్ళ బ్రహ్మాచారి, అనుముల నరసింహ చారి, ముక్కు రోజు జ్ఞానేశ్వర చారి, కొండూరు కృష్ణమాచారి ,కాసోజు కృష్ణమాచారి ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేర్చడమే ఇంపాక్ట్ ధ్యేయం

- ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ నూనె సుదర్శన్



నవతెలంగాణ - నిడమనూరు

విద్యార్థులను ఉన్నత లక్ష్యాలకు చేర్చడమే ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ నూనె సుదర్శన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు ఉచితంగా పరీక్షా ప్యాడ్ లను అందించి వారికీ పరీక్షా సమయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పరీక్షా సమయం లో ఒత్తిడికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్న నాయక్ శంకరయ్య పిఈటి యుగెందర్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారులు రాజీ పడొద్దు

- నల్లగొండ పురపాల కాని ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా
- ఆగస్టు 15 నాటికి 6 లైన్ల రహదారి పనులను పూర్తి
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ టౌన్

రోడ్లు, డ్రైనేజీ పనుల నాణ్యత విషయంలో ఇంజనీరింగ్ అధికారులు రాజీ పడుద్దని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని నల్గొండ బైపాస్ రోడ్డులో 55 కోట్ల టీఎఫ్ ఐడీసీ నిధులతో నిర్మించనున్న డ్రైన్లు, సీసీ రోడ్ల పనులు, కోటి రూపాయల వ్యయంతో నాగార్జున డిగ్రీ కళాశాల వద్ద చేపట్టనున్న హెల్త్ అండ్ హైజిన్ ఫుడ్ స్ట్రీట్ పనులకు మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో నల్గొండను ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానన్నారు. పట్టణంలో తాగునీరు, శానిటేషన్, గ్రీనరీపై మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రూ.600 కోట్లతో చేపట్టనున్న అవుటర్ రింగ్ రోడ్డు పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తున్నామని పేర్కొన్నారు.6 లైన్ల రహదారి పనులను ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామన్నారు. నల్లగొండ చుట్టూ జరగబోయే ఔటర్ రింగ్ రోడ్డులో స్థలం నష్టపోయే రైతులకు ప్రభుత్వం నుండి కోటి రూపాయలు నష్టపరిహారం అందే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

మహిళా కార్మికుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

మున్సిపల్ మహిళా కార్మికులతో మంత్రి కోమటిరెడ్డి సహపంక్తి భోజనం

మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలన్నింటిని సానుకూలంగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.బుధవారం నల్గొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ మహిళా కార్మికులు ,మెప్మా ఆర్పిలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా మహిళా కార్మికుల సమస్యలున్నటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని, 5 ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు ఇవ్వనున్నామని తెలిపారు. మహిళలలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు నల్గొండలో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్‌ంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు .కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళా కార్మికులు మహిళా దినోత్సవం సందర్భంగా గుర్తించి సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు.అనంతరం మంత్రి మహిళా కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

వేసవిలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఈ సంవత్సరం వేసవిలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉంటూ చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.బుధవారం నల్గొండ సమీపంలోని పానగల్ లో ఉన్న 19.6 ఎం ఎల్ డి నీటి శుద్ధి కేంద్రాన్ని సందర్శించారు. వాటర్ ట్రీట్మెంట్ పనులను, ఇతర గ్రామాలకు నీటి సరఫరాను మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,ప్రజారోగ్య శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జి.ఎడవల్లి,తెలకంటి గూడెం నీటి శుద్ధి కేంద్రాలను పునరుద్ధరికరించి వాటి ద్వారా కూడా తాగునీటిని గ్రామాలతో పాటు, చండూరు మున్సిపాలిటీకి సరఫరా చేసే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి నల్గొండ ఆర్డీవో రవికుమార్ ,మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాసరెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మెన్అబ్బ గోని రమేష్ ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పేద ప్రజలకు రేషన్ కార్డులు చేయడంతో పాటు ఇతర మెరుగైన సౌకర్యాలు అందించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ అన్నారు. ఆలేర్ పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగ సరళ, తుమ్మ నాగమణి, జాంగిర్బి, శివరాత్రి వెంకటేష్, గుండ్ల మల్లేశం, లక్ష్మి విజయ, యాదపాక లక్ష్మి యాదమ్మ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

రోజ్‌గార్ ఆధారిత్ జనకల్యాణ్ జాతీయ పోర్టల్ ప్రారంభం



నవతెలంగాణ-భువనగిరి రూరల్

ప్రధాన్ మంత్రి సామాజిక్ ఉత్థాన్ 'రోజ్‌గార్ అధారిత్ జనకళ్యాణ్' జాతీయ పోర్టల్‌ను ప్రధాని మంత్రి బుధవారం ప్రారంభించారని, వెనుకబడిన వర్గాల నుండి లక్ష మంది పారిశ్రామికవేత్తలకు రుణ సహాయాన్ని ఆమోదించినట్లు లీడ్‌బ్యాంకు మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాలు, వెనుకబడిన తరగతులు, పారిశుధ్య కార్మికులతో సహా అట్టడుగు వర్గాలను లక్ష్యంగా చేసుకుని వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో ప్రధాన మంత్రి సంభాషించారు. నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ (నమస్తే) కింద మురుగు, సెప్టిక్ ట్యాంక్ కార్మికులకు ఆయుష్మాన్ హెల్త్ కార్డులు, కిట్‌లను కూడా ప్రధాన మంత్రి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో లీడ్ జిల్లా మేనేజర్ శివరామకృష్ణ, లీడ్ బ్యాంకు మేనేజర్ కుమారి, పవన్ కీర్తి,హోమ్ వ్యవహారాల శాఖ అధికారి అభిజిత్ శర్మ, శ్రీనిధి ఆర్ఎం రామకృష్ణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, వివిధ మండలాల మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్లు, శ్రీనిధి లబ్ధిదారులు, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

లోక్‌సభ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావు



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు టీమ్స్ అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో లోక్‌సభ ఎన్నికలు 2024 సందర్భంగా కలెక్టరేట్ లోని అన్ని శాఖల సిబ్బందికి ఎంసీసీ, సీవిజిల్, సువిధ, మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, మీడియా సెంటర్,ఈవీఎం మేనేజ్‌మెంట్ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. ప్రింట్,అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రకటనలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు.సీ సెక్షన్ ద్వారా ఎప్పటికప్పుడు ఈసీఐ వారి అప్‌డేట్స్ అన్ని శాఖలకు తెలపాలన్నారు.పోలింగ్‌కేంద్రాలలో ర్యాంప్‌లు, టాయిలెట్స్, కరెంట్, తాగునీరు లాంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో మాక్‌పోలింగ్, ఏజెంట్స్ చేసే పనులు, పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ చేయాలన్నారు.ర్యాలీలు, రోడ్‌షోలు, మీటింగ్‌లలో డీజేసౌండ్స్ ఉపయోగించరాదన్నారు. పాఠశాలలు,దేవాలయాలు, మసీదులు, చర్చీలసమీపంలో రాజకీయ పార్టీల కార్యాలయాలు ఏర్పాటు చేయొద్దన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్-ఎల్ఎంటీలు విప్పర్ల రమేష్, సీహెచ్ శ్రీనివాసరావు, ఏవో సుదర్శన్‌రెడ్డి, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ లేకుండా ఆర్‌ఎంపీలు వైద్యసేవలందించొద్దు

- డీఎంహెచ్‌ఓ కోటాచలం



నవతెలంగాణ-తుంగతుర్తి

అనుమతులు లేకుండా గ్రామీణ వైద్యాధికారులు తమ స్థాయికి మించి వైద్యం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం హెచ్చరించారు.బుధవారం మండలపరిధిలోని మంచ్యతండా గ్రామపంచాయతీకి చెందిన ఆర్ఎంపీ భూక్యా కిషన్ తన స్థాయికి మించి వైద్యం చేయడంతో పాటు గర్భిణులను ఖమ్మం తరలించి అబార్షన్ చేస్తున్నాడని ఆరోపణ రావడంతో తండాకు వెళ్లి అతడు నిర్వహిస్తున్న క్లినిక్‌పై దాడులు నిర్వహించారు.దీంట్లో హైక్వాలిఫై డాక్టర్లు ఉపయోగించే మందులను ఇంజక్షన్లను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ ఈసోదాల్లో కిషన్ ఇంట్లో ఓ చిన్నపాటి మెడికల్ షాప్ నిర్వహిస్తూ తన స్థాయికి మించి వైద్యాన్ని చేస్తూ ఎమ్మెస్ డాక్టర్లు వాడేటి ఇంజక్షన్లు మందులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.తండాలో ఉన్న మహిళలు మొదటిసారి కూతురు జన్మిస్తే రెండోసారి కూడా గర్భం దాల్చిన మహిళలను లింగ నిర్ధారణ పరీక్షల కోసం ఇతర ప్రాంతాల్లోని ఆస్పత్రులకు తరలించి లింగనిర్ధారణ పరీక్షలు చేయిస్తున్నాడని తెలిపారు.మహిళలకు అబార్షన్ చేస్తున్నాడని పలు ఫిర్యాదులు తమకు అందాయని తెలిపారు..ఈ సమావేశంలో ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్‌కుమార్,వైద్యాధికారి లింగమూర్తి,జిల్లా విస్తరణ మాధ్యమాధికారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌ను అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ల సహకారంతో అధిక నిధులు తీసుకొచ్చి నకిరేకల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. రూ.10 కోట్ల వ్యయంతో నకరేకల్ నుంచి కడపర్తి గ్రామం వరకు నిర్మించనున్న సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలలవుతుందని, ఈ మూడు నెలల కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడం జరిగిందని చెప్పారు. గతంలో పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మూడు నాలుగు ఏళ్ళు కాలయాపన చేసి రాష్ట్రం కొత్తగా ఆవిర్భవించిందని అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే సమయం పడుతుందంటూ మాటలు చెప్పారని అన్నారు. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్, బీజేపీలు అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎంపి స్థానాల్లో కాంగ్రెస్ ను అత్యధిక స్థానాల్లో గెలిపిస్తే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను కేటాయించారని మరో 1500 ఇండ్లను తీసుకొచ్చేందుకు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగయ్య కౌన్సిలర్లు చెవుగోని రజిత శ్రీనివాస్, గద్దం స్వామి, బానోతు వెంకన్న, కందాల భిక్షం రెడ్డి , నాయకులు పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, యానాల లింగారెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు పే స్లిప్‌లు ఇవ్వాలి

- దండంపల్లి సరోజ



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఉపాధిహామీ కూలీలకు చేసిన పనికి సంబంధించిన పే స్లిప్‌లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ డిమాండ్ చేశారు. బుధవారం నల్గొండ మండలంలో జి చెన్నారం గ్రామంలో ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించి ఉపాధి కూలీల స్థితిగతులను పరిశీలించారు. అనంతరం సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి కూలీలకు రోజు కూలి పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.800 ఇవ్వాలని, రెండు పూటలా ఫోటో క్యాప్చర్ విధానాన్ని తొలగించాలని, పనిముట్లు సరఫరా చేయాలని, పది లక్షలు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షులు కట్ట అంజయ్య, ఉప్పునూతల యాదయ్య, ఎం. సత్తయ్య జి. శోభారాణి, యు. గోవిందమ్మ, భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు, జరిమానా

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

మద్యానికి బానిసై, భార్యను హత్య చేసిన కేసులో భర్తకు ఫ్యామిలీ కోర్టు అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి డి.దుర్గ ప్రసాద్ జీవిత ఖైదు ,రూ. 5వేల జరిమానా బుధవారం విధించారని ఎస్పీ చందనా దీప్తి తెలిపారు. జరిమానాచెల్లించడంలో విఫలమైతే (06) నెలల పాటు సాధారణ జైలు శిక్ష విధించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాలలోకి వెళితే ...కొండమల్లపల్లి మండలం హర్య తండా కి చెందిన నేనవత్ తౌర్య రెండవ కూతురు విజయను పెద్దవూర మండలం చింతపల్లి తండాకు చెందిన జఠావత్ శ్రీను కి 2009 లో వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. జటావత్ శ్రీను మద్యానికి బానిసైన ఏమి పని చేయకుండా తిరుగుతూ తరుచూ గొడవ పడుతుండగా భార్య విజయ వేధింపులు భరించలేక తన తల్లి గారి ఇంటి వద్దకు వెళ్లి జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలో పలు మార్లు పంచాయితీ పెట్టిన శ్రీను వైఖరిలో మార్పు రాలేదు. ఫలితం లేకపోవడంతో విజయ తల్లిగారి ఇంటి వద్ద ఉంటూ జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలో శ్రీనుకు తన బార్య విజయ పైన కక్ష పెంచుకొని తేది 31-10-2021 రోజున హార్య తండాలో వ్యవసాయ క్షేత్రం వద్ద పనికి వెళ్లిన క్రమంలో విజయను విచక్షణ రహితంగా పదునైన ఆయుధం నరికి చంపాడు. మృతురాలి తండ్రి నేనవత తౌర్య కొండమల్లపల్లి పోలీస్ స్టేషన్లో ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితుని పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరంసరైన ఆధారాలు కోర్టుకి సమర్పించారు. బుధవారం విచారణ అనంతరం నిందితుడికి జీవిత ఖైదీ మ జరిమానా విధించినట్టు ఎస్పీ తెలిపారు.ఈ కేసులో సరైన ఆధారాలు సేకరించి కోర్టుకి అందజేసి నిందితుని శిక్ష పడే విధంగా చేసిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్స్ వై.రవీందర్ ప్రస్తుత సిఐ ధనుంజయ, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,రామూర్తి, ఏపిపి జవహర్ లాల్, సీడీవో ఆర్.జగన్, సిహెచ్.ప్రవీణ్ కుమార్, లైసెనింగ్ ఆఫీసర్స్ హెడ్ కానిస్టేబుల్ పి.నరేందర్, పిసి ఎన్.మల్లికార్జున్ జిల్లా ఎస్పీ అభినందించారు.

'విద్యుత్ మీటర్లను క్లబ్ చేయొద్దు'



నవతెలంగాణ-మునగాల

మీ ఇంట్లో రెండు మీటర్లు ఎందుకు?ఇద్దరు కాపురాలు వుంటు న్నారా? ఉంటే రెండు కిచెన్‌లు లేవుకదా అంటూ ట్రాన్స్‌కో అధికారులు సపరేటుగా వున్న విద్యుత్ మీటర్లను ఒక్కటిగా క్లబ్ చేశారు.ఇలా మీటర్లు క్లబ్ చేయడంతో వినియోగదారులు బిల్లులు అదనంగా చెల్లించక తప్పడం లేదు.కొంతమంది వినియోగదారులు ఇంటి అవసరాల కోసం రెండు మీటర్లు ఏర్పాటు చేసుకున్నారు.ఇంటికి రెండు మీటర్లు ఏర్పాటు చేసుకొని బిల్లులు తక్కువగా చెల్లిస్తున్నారంటూ ఇలాంటి ఇండ్లపై అధికారులు దృష్టి సారించారు.2022 ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లోనే మీటర్లను క్లబ్ చేశారు.విడివిడిగా రెండు మీటర్లపై వాడుకున్న కరెంటు క్లబ్ విధానంతో ఒక్కటిగా యూనిట్లను లెక్కిస్తారు.ఉదాహరణకు ఒక మీటర్ నెలకు 40యూనిట్లు మరో మీటర్ 45యూనిట్ల కరెంట్‌ను వినియోగించుకుంటే మొత్తం 85యూనిట్లకు లెక్కకట్టి బిల్లు వసూలు చేస్తారు.అదే విడివిడిగా అయితే బిల్లు తక్కువగా వస్తుంది.50 యూనిట్ల వరకు ఒక రేటు 50దాటితే మరో రేటు వుంటుంది.అయితే ఈ విధానంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నెలనెలా వందలకు వందలు బిల్లులు చెల్లించ లేక పోతున్నామని వినియోగదారులు దిగాలు చెందుతున్నారు.ఇంట్లో వున్న మీటర్లను క్లబ్ చేయడంతో ప్రభుత్వం ప్రకటించిన జీరో విద్యుత్ బిల్లులు కూడా తమకు దక్కకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు జీరో బిల్లు రావాలంటే క్లబ్ చేసిన మీటర్లను విడదీయాలని పలువురు కోరుతున్నారు.హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలో సుమారు వెయ్యి మీటర్ల వరకు క్లబ్ అయినట్టు తెలిసింది.ఒక్క మునగాల మండలంలోనే 150మీటర్లను క్లబ్ చేశారు.మండల కేంద్రంలో 21మీటర్లు క్లబ్ అయ్యాయి.బాధితులంతా క్లబ్ చేసిన మీటర్లను విడదీయాలని కోరుతూ ట్రాన్స్‌కో కార్యాలయాల చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు ఇస్తున్నారు.క్లబ్ చేసిన మీటర్లను విడదీసే అవకాశం త మ పరధిలో లేదని, అది సెంట్రల్ డిస్ట్రి బ్యూటర్ పరధిలో ఉంటుందని ట్రాన్స్‌కో అధికారులు తెలుపుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.క్లబ్ విధానాన్ని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఆదర్శ వివాహాలను ప్రోత్సహిద్దాం

- అంతరాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున



నల్లగొండ టౌన్ :కట్నాలు లేని,కానుకలు లేని,కులం లేని, వివక్షతలు లేని,సమ సమాజాన్ని నిర్మించాలి అంటే ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని అప్పుడే అంతరాల లేనటువంటి సమాజం నెలకొల్పబడుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున అన్నారు.బుధవారం నల్లగొండ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి భవనంలో కులాంతర వివాహ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మునుగోడుకు చెందిన భీం ప్రసాద్ చిట్యాల కు చెందిన జ్యోతిలకు ఆదర్శ వివాహం జరిపించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ ఆదర్శ వివాహం చేసుకున్న ఈ జంట ఎన్ని ఆటుపోటులు ఎదురైనా మహనీయుల సాక్షిగా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడాలని కోరారు.ఈ దేశంలో నిత్యం రోజుకు పదుల సంఖ్యలలో కులం పేరుతో మతం పేరుతో దాడులు జరుగుతున్నాయని భౌతికంగా అంతమొందిస్తున్నారని ఇది మానుస్మృతి సృష్టించిన వివాదమేనని ఇది మానవీయ సమాజానికి మాయని మచ్చ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు,ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరి సాగర్, బీఎస్పీ రాష్ట్ర నాయకులు బొడ్డు కిరణ్, నల్గొండ జిల్లా ఇంచార్జ్ అంకెపాక శ్రీనివాస్,ఎం.వి.ఎన్ ట్రస్ట్ కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య,చింత శివరామకృష్ణ,మాల మహానాడు జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,పాలడగు ఆంజనేయులు,బొల్లు రవీందర్, మన్నె బిక్షం,చంధు,పతదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ అత్యవసర సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

పురపాలక సంఘ కార్యాలయంలో చైర్పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ పి.రామాంజుల రెడ్డి ఆధ్వర్యములో కౌన్సిల్ అత్యవసర సమావేశము నిర్వహించారు. ఈ సందర్భముగా ఏజెండాలో పొందుపర్చిన మొత్తం 41 అంశాలు చర్చించి ఏకగ్రీవముగా ఆమోదించినట్టు తెలిపారు. రాబోవు వేసవి కాలమును అధిగమించి నీటి సరఫరాను మెరుగుపరుచుటకు గాను అని విధాల చర్యలు తీసుకుంటామని తెలిపినారు. కౌన్సిల్ సమావేశము ముగిసిన తదుపరి అంతర్జాతీయ మహిళ దినోత్సవము సందర్భముగా మహిళా సభ్యులను, మహిళా సిబ్బందికి గౌరవ చైర్పర్సన్ శాలువాలు, పూలదండలతో సత్కరించి వారికి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమములో గౌరవ వార్డు సభ్యులు, కో-అప్షన్ సభ్యులు మరియు పురపాలక శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను విభజించేందుకే సీఏఏ

- సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

ప్రజలను మతపరంగా విభజించి ఎన్నికల్లో లబ్ది పొందేందుకే బీజేపీ ప్రభుత్వం సిఏఏను తీసుకొచ్చిందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో మాటా డారు. లౌకిక రాజ్యంలో సిఏఏ సాధ్యం కాదన్నారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ జిల్లా నాయకులు బచ్చన గోని గాలయ్య, పిఎస్ఎం నాయకులు కురిమిద్దే శ్రీనివాస్,సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్,మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, నాయకులు పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య,తోకల రామిరెడ్డి, భీమనపల్లి గాలయ్య,మన్నె భీమారెడ్డి, సింగపంగ రమేష్, రుద్ర రాములు, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



విక్రమ్ 31వ వర్ధంతి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఎన్డీఆర్ ఆధ్వర్యంలో విక్రం 31వ వర్ధంతి, ఆలేరు మండలం, మందనపల్లి గ్రామంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. వర్ధంతికి పార్టీ గ్రామ నాయకులు పంగ నాగరాజు అధ్యక్షత వహించగా ఏఐకేఎంఎస్ డివిజన్ నాయకులు కడకంచి రాజయ్య జండా ఆవిష్కరించి ,రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ విక్రమ్ కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు పంగ అంజయ్య మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం,పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడారన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి, పి ఓ డబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, రాష్ట్ర నాయకులు పంగ సరిత, పివైఎల్ నాయకులు ఐల రమేష్, కర్రే మల్లేష్, జయమ్మ, సుధీర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధం : ఎంపీటీసీలు

మర్రిగూడ:ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి పై మరోసారి అవిశ్వాస తీర్మానం పెట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఎంపీటీసీలు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు ఎంపీటీసీలు మాట్లాడారు. తమ గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటూ ప్రతి కార్యక్రమంలో ఎంపీపీ ఏకపక్ష ధోరణి వల్లనే గతంలో అతనిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని ఆర్డీవోకు పత్రాలు అందజేశామన్నారు. ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి తప్పుడు పత్రాలు సృష్టించి అవిశ్వాసాన్ని వాయిదా వేయాలని హైకోర్టు నుండి స్టే తెచ్చుకున్నారని తెలిపారు. తమ్మడపల్లి ఎంపీటీసీ గండికోట రాజమణి హరికృష్ణ ఆధ్వర్యంలో హైకోర్టులో మెజార్టీ ఎంపీటీసీలు కౌంటర్ పిటిషన్ దాఖలు చేసినట్టు తెలిపారు.మంగళవారం ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి దాఖలు చేసిన పత్రాలను పరిశీలించిన న్యాయస్థానం అతని స్టేను కొట్టివేసి అవిశ్వాసం పెట్టేందుకు తీర్పు ఇచ్చిందన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు కట్కూరి వెంకటేష్,సిలువేరు విష్ణు,ఏర్పుల శ్రీశైలం,బంతిలాల్,రాజమణి హరికృష్ణ,మమత గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
గురువారం | మార్చి 14, 2024 | www.navatelangana.com

క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి వెంకటరెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ జేఏసీ కమిటీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదేపాక లింగయ్య , జిల్లా అధ్యక్షులు యానాల శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, గాలి మురళి, కోశాధికారి కూతురు కల్యాణి, ఉపాధ్యక్షులు శంకర్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వడపర్తి కత్వలోకి గోదావరి నీళ్లను అందించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా వడపర్తి కత్వలోకి గోదావరి జలాలను అందించి ఈ ప్రాంతం రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని వడపర్తి గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎండిన పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కొండపోచమ్మ రిజర్వాయర్ నుండి వడపర్తి తత్వలోకి నీళ్లు నింపి రైతులను ఆదుకోవాలని నర్సింహ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పాండాల మైసయ్య, సిపిఎం నాయకులు ఆంజనేయులు, రైతులు ఉడత నరసింహ, మారగోని జంగయ్య, వెంకటేశం, బిచ్చల వెంకటయ్య, కొండల్ రెడ్డి మేడబోయిన రాములు, చిన్న శంకరయ్య లు పాల్గొన్నారు.

ఒంటిపూటకు వేళాయె



- రేపటి నుంచి ఒక పూట బడులు
- జిల్లాలో 1484 పాఠశాలల్లో 2 లక్షలా 9 వేలా 190 మంది విద్యార్థులు

నవతెలంగాణ -నల్లగొండ టౌన్

మార్చిలోనే ఎండ వేడి పెరిగింది. నల్లగొండ జిల్లా సగటు ఉష్ణోగ్రత 37 .2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. రాష్ట్రమంతా వేడి పెరగడంతో విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఈ నెల 15 నుంచి అన్ని పాఠశాలలు మధ్యాహ్నం వరకే నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లాలో శుక్రవారం నుంచి పాఠశాలల్లో ఉదయం 8 గంటలకు తరగతులు ప్రారంభమై మధ్యాహ్నం 12.30 గంటలకు ముగియనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నం 12.30 గంటల తర్వాత విద్యార్థులకు భోజనం వడ్డిస్తారు.

జిల్లాలో 1484 పాఠశాలల్లో 2 లక్షల 9 వేల 190 మంది విద్యార్థులు.....

జిల్లాలోని అన్ని యాజమాన్యాల కింద 1,484 పాఠశాలలు ఉండగా.. దాదాపు 2 లక్షలా 9 వేలా 190 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ నెల 15 నుంచి ఒంటిపూటే పాఠశాలలు నిర్వహిస్తుండటంతో ఉద యం 7.45 గంటలకు మొదటి గంట మోగించాల్సి ఉంటుంది. ప్రార్థన ఉదయం 7.50కి ప్రారంభమై 8 గంటలకు ముగిస్తుంది. ఆ తర్వాత మొదటి పీరియడ్ ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే పదో తరగతి వార్షిక పరీక్షలు ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్నాయి. పదవ తరగతి విద్యార్థులకు మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు కొనసాగుతాయి. పరీక్షలు ముగిసే వరకు ఇదే షెడ్యూల్ పాటించాల్సి ఉంటుందని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు.

ఉక్కపోత తప్పదా..?

వేసవి నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉక్కపోత తప్పలా లేదు. జిల్లాలోని చాలా వరకు పాఠశాలల్లో ఇప్పటివరకు విద్యుత్ సౌకర్యం లేదు. కొన్నింట్లో విద్యుత్ ఉన్నా ఫ్యాన్లు ఏర్పాటు చేయలేదు. అలాగే ఏప్రిల్‌లో మరింత ఎండలు పెరిగే అవకాశం ఉన్నందున చల్లని తాగునీరు కూడా అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉంది. విద్యాశాఖ అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ఏప్రిల్ 24 నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఎండ వేడి మరింత పెరగకముందే జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి.
డీఈఓ బొల్లారం బిక్షపతి

జిల్లాలోని అన్ని యాజమాన్యాల కింద పని చేస్తున్న పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు నిర్వహించాలి. నిబంధనలు అతిక్రమించి విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి. జిల్లాలో తాగునీటి, విద్యుత్ సౌకర్యం లేని బడుల వివరాలు సేకరిస్తున్నాం. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం.

ఉద్యోగుల పేరుతో రుణాలు



- రూ.4.50 కోట్లు స్వాహా చేసిన ఎస్‌బీఐ మేనేజర్
- 24 మంది ఉద్యోగుల పేర రుణాల మంజూరు
- అలస్యంగా వెలుగులోకొచ్చిన సంఘటన

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఓ బ్యాంక్ మేనేజర్ ఉద్యోగుల పేరుతో బ్యాంకు సొమ్ము కాజేశాడు. సూర్యాపేట పట్టణంలోని నేషనల్ హైవే పక్కన ఉన్న ఎస్‌బీఐ బ్రాంచిలో చోటు చేసుకున్న భారీ కుంభకోణం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై కేసు నమోదు చేసుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్‌గా పని చేసిన సూర్యాపేట జిల్లాకు చెందిన షేక్ సైదులు ఈ కుంభకోణానికి సూత్రదారి.ఇతను గత 2022, 2023లో దాదాపుగా 24 మంది పేరుతో రుణాలు మంజూరు చేసి రూ.4.50 కోట్లు స్వాహా చేశాడు. ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగం చేస్తూ బ్యాంక్ రుణం తీసుకునేందుకు అర్హత కలిగిని వారిని ఎంచుకొని కుభకోణానికి శ్రీకారం చుట్టాడు. అంతే కాకుండా బ్యాంకు రుణం కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత ఉన్నప్పటికీ సాంకేతిక కారణాలు చూపి, అవసరమైన అదనపు పత్రాలు లేవంటూ రుణ దరఖాస్తును తిరష్కరించి..ఆపై అదే అప్లికేషన్ ఆధారంగా, దరఖాస్తుదారుడి పేరు, వివరాలతో నకిలీ పత్రాలు సృష్టించే వాడు. వీటి ఆధారంగా వారి పేర్లతో మరోసారి రుణం కోసం దరఖాస్తు చేశాడు.దీనికి రుణం మంజూరు చేసినట్లు బ్యాంకు రికార్డుల్లో పొందుపర్చారు.ఒక్కో దరఖాస్తుదారుడి పేరుతో కనిష్టంగా రూ.15 లక్షలు కాజేశాడు.ఈ మొత్తాన్ని తమ సొంత ఖాతాల్లోకి మళ్లించారు.ఈ విషయం బాధిత ఉద్యోగులకు ముందుగానే తెలిసినట్లు సమాచారం

కుంభకోణం వెలుగులోకి వచ్చింది ఇలా....

ఉద్యోగులు పేరుతో రుణం తీసుకోని తమ ఖాతాల్లోకి మళ్ళించుకున్న బ్యాంకు మేనేజర్ సైదులు గతేడాది బదిలీపై హైదరాబాద్‌లోని హైద్రాబాద్‌లోని సీసీజీ (కమర్షియల్ క్లయిట్‌గ్రూప్) మేనేజర్‌గా బదిలీ అయ్యాడు.అయితే తాను తీసుకున్న ఈ రుణాలకు ప్రతినెలా ఈఎంఐలు చెల్లిస్తూ వస్తున్నాడు.2024 ఫిబ్రవరి ఈఎంఐ చెల్లించకపోవడంతో ఉద్యోగులకు బ్యాంకు నుంచి నోటీసులు వచ్చాయి. ఇలా అసలు విషయం తెలుసుకున్న బాధితులు సూర్యాపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఇతను రామాంతపుర్ ఎస్‌బీఐ మేనేజర్‌తో కలిసి ఇదే తరహా మోసం చేసి రూ. 2.84 కోట్లు, సికింద్రాబాద్‌లో వెస్ట్‌మారేడుపల్లి బ్రాంచి నుంచి రూ. 9.50 కోట్లు కాజేసినట్లు సమాచారం.

కొందరు ఉద్యోగులకు తెలిసే చేశారా...

సూర్యాపేట ఎస్‌బీఐ (నేషనల్ హైవే) బ్రాంచిలో ఖాతాలు ఉన్న ఉద్యోగుల పేరుతో సదరు మేనేజర్ రుణం మంజూరు చేసి తన ఖాతాల్లోకి మళ్లించి స్వాహా చేశాడు.పోలీస్‌శాఖలో 11 మంది ఉద్యోగులు, వైద్యారోగ్యశాఖలో ఇద్దరు, విద్యాశాఖలో ఇద్దరు, ఎక్సైజ్‌లో ఇద్దరు, కలెక్టరేట్‌లో వివిధ శాఖలకు చెందిన ఐదుగురు, ఇద్దరు ప్రయివేట్ ఉద్యోగులు, మొత్తం 24 మంది ఉన్నట్లు ఉద్యోగుల పేరుతో రుణం తీసుకున్నాడు.అయితే తమ పేర రుణాలు తీసుకున్నట్లు కొందరు ఉద్యోగులకు ముందుగానే తెలిసినట్లు సమాచారం. మేనేజర్‌తో ఉద్యోగులు పర్సంటేజ్ మాట్లాడుకొని రుణం తీసుకునేందుకు అంగీకరించినట్లు తెలుస్తోంది.మరికొంత మంది ఉద్యోగులు మేనేజర్ మాయమాటలకు మోసపోయినట్లు సమాచారం.

ఆశాలకు లెప్రసీ సర్వే పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ- నల్లగొండ టౌన్

ఆశా వర్కర్లకు రెండేండ్లుగా చేసిన లెప్రసీ సర్వే బిల్లులు వెంటనే ఇప్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ బుధవారం ఒక పట్టణంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎ కొండలరావు కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు పంపించినట్టు పేర్కొన్నారు. అనేక జిల్లాల్లో ఈ సర్వే సంబంధించిన బిల్లులు ఎప్పుడో చెల్లించారని,మళ్లీ ఇప్పుడు సర్వే చేయమనడంతో గత డబ్బులే రాక ఆందోళనతో ఉన్న ఆశ వర్కర్లు తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు . లెప్రసీ సర్వే టైం కూడా ఉదయం 6 గంటలకే వెళ్లాలని అధికారులు చెబుతున్నారని . మహిళలు ఇంటిదగ్గర పిల్లల స్కూలు అందులోను పరీక్షల టైం వారికి టిఫిన్ భోజనం ఇంటి పనులు ఉన్నందున టైమింగ్ కూడా మార్చగలరని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.

క్యాంపెనింగ్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్



యువజన కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెనింగ్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ఆవిష్కరించారు. కార్యకర్తలకు పార్లమెంట్ ఎన్నికల సంబంధించి డోర్ టు డోర్ క్యాంపెనింగ్ గురించి కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి ఎలిమినేటి సురేష్,అసెంబ్లీ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, నియోజకవర్గ కమిటీ సభ్యులు ప్రవీణ్ రెడ్డి,బోడిగే స్వామి మరియు మండల ,పట్టణ అధ్యక్షులు మహేష్ రెడ్డి,చిక్కుల శివ, భాస్కర్ రెడ్డి, జ్యోతి బస్,ముద్దం విజయ్,బొంబాయ్ శ్రీను,గుండ్లపల్లి యాదగిరి, కొర్వి నవీన్, మోయిన్, తరుణ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

కల్లుగీత కార్మికులకు నూతన సభ్యత్వం, గుర్తింపుకార్డులు పంపిణీ

సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

మండలంలోని నెమ్మికల్ గ్రామంలో నూతనంగా కల్లు గీత కార్మిక సహకార సంఘంలో 43 మందికి బుధవారం నూతన సభ్యత్వం గుర్తింపు కార్డులు కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఉపయోగపడ్తాయన్నారు.50 ఏండ్లు నిండిన ప్రతి గీత కార్మికునికి పెన్షన్ వర్తిస్తుందన్నారు. అందుకనే ప్రతి గీత కార్మికుడు సభ్యత్వం కలిగి తీసుకోవాలన్నారు.వారికి ఐదెకరాల భూమి ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దశలవారీగా మద్యనిషేధం అమలు చేయాలని,వారికి రెండురోజులు లిక్కర్ డ్రైవ్‌డేగా ప్రకటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లు గీతకార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఉయ్యాల నగేష్, సొసైటీ అధ్యక్షులు చౌగాన్ని మల్లయ్య, నాయకులు మడ్డి రాములు, బుడిగ సత్తయ్య బుడిగసైదులు, మడ్డి మహేష్, కొండమల్లయ్య, కొండ గణేష్, వెలుగురి నరేష్ ,కొండ కాశయ్య ,కాట్ల వెంకన్న, మడ్డి నాగరాజు ,మడ్డి గణేష్, జెర్రిపోతుల నాగరాజు, కోల్లు మహేష్ ,నారగాని మహేందర్, చౌగాని మధు ,తదితరులు పాల్గొన్నారు.

మున్నూరుకాపులకు కార్పొరేషన్ కేటాయింపు హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మున్నూరుకాపులకు కార్పొరేషన్ కేటాయింపు హర్షనీయమని ఆ సంఘం నాయకులు పెద్దిరెడ్డి రాజా అన్నారు. మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం జిల్లాకేంద్రంలోని మహాత్మాజ్యోతిరావుపూలే విగ్రహం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపుల బలోపేతానికి కృషి చేస్తుందని తెలిపారు. సీఎం ప్రకటనను తామంతా స్వాగతిస్తున్నామన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతుందన్నారు.రాజకీయాలు కేవలం ఎన్నికల సందర్భంలోనే అని పాలన సమయంలో అంతా ఒక్కటేనన్న భావంతో సీఎం పరిపాలన సాగిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లల రమేశ్‌నాయుడు, నిద్ర సంపత్‌నాయుడు, రామసాని సుధాకర్, కడియం శ్రీనివాస్, కొత్తపల్లి ప్రసాద్, మట్టపల్లి ప్రసాద్, మిర్యాల కృష్ణమూర్తి, గాలి శ్రీనివాస్‌నాయుడు, తోట శంకర్, పిట్టల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

14నుండి శ్రీ మార్కండేశ్వర స్వామి వార్షికోత్సవాలు

నవతెలంగాణ - చండూరు

ఈ నెల 14 నుండి 18తేదివరకు స్థానిక శ్రీ మార్కండేశ్వర స్వామి 75 వ వార్షిక మహోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ నిర్వాకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.14 శ్రీ స్వామివారి కళ్యాణ , ఊరేగింపు ,15 న పంచ సప్తితి ,16 గాయత్రి యజ్ఞము, 17న శ్రీ పార్వతీ పరమేశ్వరల విమాన రథోత్సవం 18 న అగ్నిగుండాలు ,19 శ్రీ భూదేవి,నీలాదేవి , సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు.

టెండర్‌ను మార్చి జీతం పెంచాలని సమ్మె

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

టెండర్ ను మార్చి, జీతాలను పెంచి ఇవ్వాలని కోరుతూ నల్లగొండ మెడికల్ కళాశాల లో పనిచేసే శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది బుధవారం నుండి సమ్మెను ప్రారంభించారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సుమారు 40 మంది సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొన్నారు. ఏ అధికారికి విన్నవించిన.. ఎంతో కాలంగా ఎదురుచూసిన సమస్య పరిష్కారం కాకపోవడం తో సమ్మెలోకి వెళ్లినట్టు పలువురు సిబ్బంది పేర్కొన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టెండర్ మార్చాల్సి ఉండగా ఇంతవరకు మార్చలేదని ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో ఉన్న మెడికల్ కళాశాలల అన్నింటిలో, అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి శానిటేషన్, సెక్యూరిటీ టెండర్ మార్చి, సిబ్బందికీ జీతాలు రూ.15600 పెంచి ఇస్తున్న మాకు మాత్రం నేటి వరకు కేవలం 6000 రూపాయలను మాత్రమే ఇస్తున్నారని వాపోతున్నారు.పెరిగిన ధరలతో, తక్కువ జీతంతో కుటుంబం ఎలా గడుస్తుందని ఆవేదన చెందుతున్నారు. జీతాలు పెంచి ఇచ్చేవరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ సమ్మెలో శ్రీను, రాజు, మధు, మురళి, జమీర్, జానయ్య లక్ష్మి, అండాలు, కరుణ, విజయ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఎం ఎస్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోబుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీను ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, ఫౌండేషన్ మెంబర్స్ రాజేష్ పరమేష్, జై కృష్ణ ,రజాక్ పాఠశాల ఉపాధ్యాయులు నోవా, మోతిలాల్ , మసూవన్ రెడ్డి ,పార్వతి, చంద్రకళ ,సునీత, శశిధర్ ,తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంజిత మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తీర్ణత సాధించి మంచి పేరు ప్రఖ్యాతను తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ,ఫౌండేషన్ మెంబర్స్ రాజేష్ పరమేష్ ,ఉపాధ్యాయులు నవీన్, సోమయ్య ,సైదా జై కృష్ణ ,పి ఈటి గిరీ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు




నవతెలంగాణ-బొమ్మలరామారం

ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి బావుల్లో బోరుల్లో భూగర్భజాలాలు అడుగంటి పంట ఎండిపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పార్టీ ఆధ్వర్యంలో మండలం దేవినితండా గ్రామంలో భాస్కర్ అనే రైతు 10 ఎకరాల పైగా ఎండిపోయిన వారి పంట పొలాలను పరిశీలించడం జరిగింది.అనంతరం మాట్లాడుతూ.. ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు ఎకరానికి అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టి రైతులు కష్టపడితే బావులు బోర్లు వట్టిబోయి పెట్టిన వరి పంట ఎండిపోయి పోవడంతో రైతులకు కన్నీరే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి అధికారులతో సర్వే చేయించి పంటలు ఎండిపోయిన ప్రతి రైతు కుటుంబానికి ఎకరానికి 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలి, మండలంలో సాగు త్రాగు నీరందించే విధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ర్యకలశ్రీశైలం, రైతులు భాస్కర్, సన్నాఫ్ పాండు, సన్నాఫ్ పాండు రామ్ చందర్, సన్నాఫ్, బాత్య, చంద్రు,అమర్, పాండు ,అంగూర ,రామ్ తార్ చందర్, భూక్య శంకర్సన్నాఫ్ పాండ్యా, తదితరు నాయకులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం అన్నారు. బుధవారం పురపాలక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 16 బిసి వెనుక బడిన కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది గత ప్రభుత్వంలో నిధులు, విధులు లేక పేరుకే కార్పొరేషన్లు ఏర్పాటు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్,మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ,బ్లాక్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు కుడికాల సృజన,కాంగ్రెస్ పార్టీ నాయకులు కడవెరు వెంకటేష్,తడక గౌరీ శంకర్, అంకం పాండు, మంగళపల్లి రాజా రమేష్, సురపల్లి రాము,రుద్ర చందు, సీత కృష్ణ, అటిపాముల నగేష్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు అంజమ్మ, పట్టణయువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు అడేపు అరవింద్, అంబటి సాయి, పెంట నవీన్, కస్తూరి భాస్కర్,

'శాంతి నీకేతన్'లో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ -పెద్దవూర

మండల కేంద్రంలోని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నడ్డి ఆంజనేయులు మాట్లాడు తూ పట్టుదలతో చదివి ఆదర్శంగా నిలవాలన్నారు.అనంతరం నృత్యాలతో, గీతాలతో, స్లామ్ పుస్తకాలతో, ఒకరికొకరు ఉండిపోయేలా విద్యార్థులు తమ తమ భావాలను వ్యక్తపరచుకున్నారు. అనంతరం గతం ఈ పాఠశాల లో చదివి ఉద్యోగాలు చేస్తున్న వారిని ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రమేష్, వెంకన్న,శంకర్,రమీజ, శ్రీ లక్ష్మిఅనిత, నవ్య, శివలీల, పుష్ప, శిరీష, రాణి, లావణ్య, సంధ్య, లలిత, మౌనిక, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల పద్మశాలి సంఘం నాయకులు, సామాజిక వేత్త మారం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు రాంబాబు, కార్యదర్శి రాంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ,మాజీ విప్ ఈరవత్రి అనిల్ కుమార్‌లకు పద్మశాలీల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి జెల్లా బిక్షం, పట్టణ కోశాధికారి మసరం కృష్ణమూర్తి, తీరందాస్ విష్ణు, రావిరాల నాగేందర్, ముషం నరసింహ ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.